# వాస్తవం

డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం 04.11.2025








# ఢీకొట్టిన మృత్యువు

## చేవెళ్ల వద్ద ఘోర దుర్ఘటన

### ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్.. 19 మంది దుర్మరణం

ఇద్దరు డ్రైవర్లు సహా ప్రయాణికులు మృతి..ప్రమాదంలో మరో 25 మందికి గాయాలు.. తీవ్రగాయాలపాలై కొందరు.. కంకర లోడ్ మీదపడి ఊపిరాడక మరికొందరు దుర్మరణం ఒకవైపు 8 సీట్లుసహా పూర్తిగా ధ్వంసమైన బస్సు..హైదరాబాద్-బీజాపూర్ హైవేపై మీర్జాగూడ వద్ద ఘటన..ప్రమాదంపై మోదీ, రేవంత్ విచారం..ప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి..రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు..ఆర్టీసీ 2 లక్షలు.. కేంద్రం మరో 2 లక్షల ఎక్స్‌గ్రేషియా



5లో

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ గేట్ వద్ద సోమవారం తెల్లవారుజామున మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ దుర్ఘటనలో టిప్పర్, బస్సు డ్రైవర్లు ఇద్దరు సహా 19 మంది దుర్మరణం పాలయ్యారు.




# విషం కక్కిన వేమూరి కలం

## పతనావస్థకు రాధాకృష్ణ పాత్రికేయం

### నార్సిసిస్టిక్ డిజాస్టర్ అంటూ వైఎస్ జగన్‌పై అక్కసు

- వేమూరి రాధాకృష్ణది జర్నలిజమేనా?
- 365 రోజులు చంద్రబాబు భజన జగన్ మీద ద్వేషం..ఛీ..ఛీ ఇదేం జర్నలిజం?
- నీతిని వీడి బాబుని భుజానెత్తుకుని
- చెప్పడానికే వేమూరి వారి నీతులు
- తనుకున్నది నార్సిసిస్టిక్ మానస రోగం కాదా?

4లో



కె.ఆర్ ఉన్నమాట

ఆంధ్రజ్యోతి సంస్థల ఎండి వేమూరి రాధాకృష్ణ ఎవరు ఏమనుకున్నా తను మాత్రం ఏపీ సీఎం చంద్రబాబుని 365 రోజులు భుజానికెత్తుకుంటా నని తన రాతల ద్వారా నిరూపించు కుంటూనే ఉంటారు.ప్రతీ ఆదివారం వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్ర జ్యోతిలో కొత్త పలుకు అనే శీర్షిక పేరుతో రాస్తుం టారు.ఈ కొత్త పలుకు శీర్షికలో కొత్తదనం ఏమీ ఉండదు.ప్రతీ వారం తెలుగు దేశం అధినేత చంద్రబాబు భజన చేయడం.. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మీద ద్వేషం కక్కడం మినహా మరొకటి ఉండదు.వాస్తవానికి వేమూరి రాధాకృష్ణ పూర్వ ఆంధ్రజ్యోతిలో సైకిల్ మీద తిరుగుతూ వార్తలు సేకరించే స్థాయి జర్నలిస్టు అనేది జగమెరిగిన సత్యమే. జర్నలిజంలోకి రాకమునుపు సైకిల్ మీద కిరోసిన్‌ని దొంగతనంగా అమ్ముతుండే వాడినని ఆయనే స్వయంగా ఏదో సందర్భంలో బయటపెట్టారు. ఇంతటి సామాన్య జీవితం నుంచి నేడు ఒకప్పు డు తను పనిచేసిన ఆంధ్రజ్యోతి పత్రికకే అధిపతి అయ్యారంటే ఇందులో వేమూరి రాధాకృష్ణ కృషి ఉందో లేక మరేదైనా మర్మం ఉందో తెలియదు.

## డిజిటల్ అరెస్టులపై

# ఉక్కు పాదం

### సుప్రీంకోర్టు హెచ్చరిక



**న్యూఢిల్లీ :** దేశంలో పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్ కేసులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సుప్రీంకోర్టు సోమవారం చెప్పింది. ఈ కేసులపై కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ, సీబీఐ (కేంద్ర దర్యాప్తు సంస్థ) సీల్డ్ కవర్‌లలో సమర్పించిన రెండు నివేదికలను పరిశీలించింది. సైబర్ నేరగాళ్లు వయోవృద్ధులతో సహా అనేక మంది నుంచి రూ.3,000 కోట్ల మేరకు సైబర్ నేరగాళ్లు దోచుకోవడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. తాము కఠినమైన ఆదేశాలను జారీ చేయకపోతే, ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని పేర్కొంది. దర్యాప్తు సంస్థలను న్యాయపరమైన ఆదేశాల ద్వారా బలోపేతం చేయవలసిన అవసరం ఉందని చెప్పింది. ఈ నేరాల విషయంలో ఉక్కు పిడికిలితో వ్యవహరించాలని నిర్ణయిం చుకున్నామని స్పష్టం చేసింది. కోర్టుకు సహాయపడేందుకు సుప్రీం కోర్టు నియమించిన అమికస్ క్యూరీ ఇచ్చే సలహాల ఆధారంగా ఆదేశాలను జారీ చేస్తామని తెలిపింది. తదుపరి విచారణ ఈ నెల 10న జరుగుతుందని తెలిపింది.



## వీధి కుక్కల కేసులో సుప్రీం తీర్పు 7న

**న్యూఢిల్లీ :** అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన చీఫ్ సెక్రటరీల హాజరును నమోదు చేసిన తర్వాత వీధి కుక్కల నిర్వహణకు సంబంధించి చేపట్టిన సుమోటో కేసులో నవంబర్ 7న తీర్పును వెలువరిస్తామని సుప్రీంకోర్టు సోమవారం తెలియచేసింది. అన్ని రాష్ట్రాలకు చెందిన సీఎస్‌లు హాజరై అఫిడవిట్లు సమర్పించారని ధర్మాసనం తెలిపింది. కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఇంకా అఫిడవిట్లు రావలసి ఉందని పేర్కొంది. ప్రభుత్వ సంస్థలు, కార్యాలయ ప్రాంగణాలలో వీధి కుక్కలకు ఆహారం అందచేయడానికి సంబంధించి త్వరలోనే నిర్దిష్టమైన ఆదేశాలు జారీచేస్తామని సుప్రీంకోర్టు తెలిపింది.

# నేపాల్‌లో ఏం జరిగిందో చూడండి

### పోర్నోగ్రఫీని బ్యాన్ చేయాలన్నపిటిషన్‌పై సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** పోర్నోగ్రఫీపై నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఇటీవల నేపాల్‌లో జరిగిన జెన్ జీ ఉద్యమాన్ని ప్రస్తావించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు తిరస్కరిం చింది. కానీ నాలుగు వారాల తర్వాత విచారణకు హామీ ఇచ్చింది. పోర్నోగ్రఫీ కంటెంట్ అందుబాటులో ఉండటంపై పరిమితులు విధించే విధానాన్ని ప్రభుత్వం రూపొందించాలని పిటిషనర్ కోరారు. ముఖ్యంగా ఈ కంటెంట్ మైనర్లకు అందుబాటులో ఉండటంపై ఆంక్షలు విధించాలన్నారు. చాలా వెబ్‌సైట్లు పోర్నోగ్రఫీని ప్రోత్సహిస్తున్నాయని, దాని వల్ల వినియోగదారులపై ప్రతికూల ప్రభావం పడుతున్నదని పేర్కొన్నారు. దీనిపై సుప్రీంకోర్టు స్పందిస్తూ, బలవంతంగా డిజిటల్ కంటెంట్‌పై నిషేధం విధించడం వల్ల నేపాల్‌లో మాదిరిగా అశాంతి చెలరేగే అవకాశం ఉంటుందని వ్యాఖ్యానించింది. 'నిషేధంపై నేపాల్‌లో ఏం జరిగిందో చూడండి' అని పేర్కొంది.

# ఎస్ఎల్‌బీసీని పూర్తిచేసి తీరుతాం

### ఆధునిక టెక్నాలజీతో పనులు
### టన్నెల్ పూర్తయితే 30 టీఎంసీలతో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు
### హెలీ మాగ్నెటిక్ టన్నెల్ సర్వే పరిశీలనలో సీఎం రేవంత్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్, నవంబర్ 3:** శ్రీశైలం ఎడమ కాల్వ ప్రాజెక్టు సొరంగం (ఎస్ఎల్‌బీసీ) మార్గం పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యాధునిక టన్నెల్ టెక్నాలజీతో పనులు చేపడతామని తెలిపారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా మన్నెవారిపల్లి వద్ద ఎస్ఎల్‌బీసీ హెలీ మాగ్నెటిక్ సర్వేను హెలికాప్టర్‌లో వచ్చి మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి సీఎం పరిశీలించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వివరాలతో కూడిన ఫొటో ఫీచర్‌ను తిలకించి, పరికరాలను పరిశీలించారు. నేషనల్ జియోఫిజికల్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు చేపడుతున్న మాగ్నెటిక్ జియోఫిజిక్ సర్వే వివరాలను ముఖ్యమంత్రి, మంత్రులకు అధికారులు వివరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రం లో 2004లో రాజశేఖర్‌రెడ్డి టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని, అప్పట్లో రూ. 2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని, ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4,600 కోట్లతో పూర్తిచేయాల్సి వస్తుందని చెప్పారు. ఇది పూర్తయితే 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. ఈ పనులు చేపట్టిన క్రమంలో ఎనిమిది మంది



ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. టన్నెల్‌ను పూర్తి చేసేందుకు ఆర్మీ అధికారులను డిప్యూటేషన్‌పై తెలంగాణాకు తీసుకొచ్చినట్టు వెల్లడించారు. ఇంకా 9.8 కిలోమీటర్ల పనులు పూర్తి కావాల్సి ఉన్నదని తెలిపారు. గిరిజనులకు న్యాయం చేసి వారికి నష్టం జరగకుండా ఆదుకుంటామని డిసెంబర్ 31లోగా సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి**

**వాస్తవం:ఎండపల్లి**





ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం. ఎండపల్లి ప్యాక్స్ ఆధ్వర్యం లో చర్లపల్లి, కొండాపూర్, ఎండపల్లి, అంబారి పేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. కొత్తపేట శాతవాహన జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ మిల్లు సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్య క్రమం లో ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఎండపల్లి మండల తహసిల్దార్ ఎర్ర అనిల్ కుమార్, ఎంపిడీవో ఉప్పరపల్లి నరేష్ కుమార్, ఎండపల్లి వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, ఏఈఓ ఎస్ లావణ్య, ఏపిఎం తులసిమాత, సిసి జక్కు శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, హమాలీలు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**వాస్తవం: సిరిసిల్ల**

అక్టోబర్ 31న పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు లక్కె లక్ష్మీ రాజం పదవీ విరమణ పొందిన సందర్భంగా టిఆర్టిఎఫ్ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ పక్షాన సోమవారం ఘనంగా సన్మానించి,పదవీ విరమణ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ లు మాట్లాడుతూ.. శ్రీ లక్కె లక్ష్మీరాజం తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సిరిసిల్ల మండల అధ్యక్షుడిగా చాలా కాలం పని చేశారని తెలిపారు లక్కె లక్ష్మీరాజం ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ టి ఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్షులు పోతుగంటి రమేష్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు బూట్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ఓసిపి 2 బ్యాక్ వాటర్‌తో నీట మునిగిన పంట పొలాలు

**వాస్తవం:రామగిరి**




రామగిరి మండలం ఆదివారపేట గ్రామానికి చెందిన లద్నాపూర్ శివారులోని పంట పొలాలు ఆర్జీ 3 డివిజన్ ఓ సి పి 2 బ్యాక్ వాటర్ తో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి అనంతరం రామగిరి తహషీల్దార్ సుమన్ కు మాజీ జెడటిసి మైదం భారతి వరప్రసాద్ ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందజేశారు. తహషీల్దార్ సూచన మేరకు ఓసిపి 2 ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్. వెంకటరమణ ను కలిసి నష్ట తీవ్రతను వివరించగా వెంటనే రెండు జె సి పి లు ఏర్పాటు చేసి 24 గంటలలో నీటిని తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది.బ్యాక్ వాటర్ ను వెంటనే తొలిగించి రైతుల పంట పొలాలను కాపాడి ఆదివారం పేట,లదనాపూర్ రైతులకు న్యాయం చేయాలనీ రామగిరి తహసీల్దార్‌ను సింగరేణి ప్రాజెక్ట్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైదం వరప్రసాద్,పి ఏ సి ఎస్ ఉపాధ్య క్షులు ఎలువక కొమురయ్య, ఇల్లందుల సంజీవ్,మెండే ఓదెలు,మైదాం సుధాకర్, కుమార్, చిప్ప చంద్రయ్య, ఎలువక రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం పరమేశ్వర్ రెడ్డి ప్రచారం



**వాస్తవం : ఉప్పల్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.సోమవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రెహమత్ నగర్ తదితర ప్రాంతాల్లో పరమేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే నవీన్ యాదవ్‌ను గెలిపిస్తాయని పరమేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్,జమీలా బేగం,పర్వతాలు, నూతుల కంటి రాజు,ముత్యాల బాబు,బాలరాజ్ ఫసిదుద్దీన్,మనోహర్,ఉపేందర్ రెడ్డి,జానీ పాల్గొన్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**ఎస్పీ మహేష్ బిగితే**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బిగితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

## బిఆర్ఎస్‌కు ముస్లిం మైనారిటీల సంపూర్ణ మద్దతు

**సీతారాం ధూళిపాళ**

**వాస్తవం : రాజేంద్రనగర్**



జూబ్లీహిల్స్‌లో జరిగే ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గోపీనాథ్‌కు ముస్లిం మైనారిటీల మద్దతు సంపూర్ణంగా ఉందని మణికొండ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.సోమ వారం ఆయన ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో జరిగిన ఎన్నికల ప్రచా రంలో మణికొండ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు బూత్‌లలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. నియోజకవర్గంలోని ప్రజలు, ముస్లిం మైనా రిటీలు పెద్ద ఎత్తున మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతు తెలు పుతున్నారని ధూళిపాళ పేర్కొన్నారు. భారీ మెజారిటీతో బిఆ ర్ఎస్ విజయం ఖాయమని ప్రజల మద్దతును కాంగ్రెస్, బిజెపి జీర్ణించు కోలేకపోతున్నాయని ఆయన అన్నారు.

SRK
GREEN ENERGY

# కాంగ్రెస్ నేత వసూళ్ల పర్వం

**అక్రమంగా పశువులుతరలించే వారివద్ద చేతివాటం**
**స్థానికంగా వెల్లువెత్తుతున్న విమర్శలు**
**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

అక్రమంగా తరలిస్తున్న వారి వద్ద చెన్నూరు పట్టణానికి చెందిన ఓ కాంగ్రెస్ నేత వసూళ్ల పర్వం ఆలస్యంగా వెలుగులోకి రాగా స్థానికంగా చర్చనీయాంశం అయింది. సోమవారం రోజున మహారాష్ట్ర నుండి మంచిర్యాల వైపు ఓ బొలెరో వాహనంతో పాటు మరో వ్యానులో పలువురు వ్యక్తులు అక్రమంగా పశువులు తరలిస్తుండ దానికి గుర్తించిన కాంగ్రెస్ నేత అట్టి వాహనాలను కిష్టంపేట ఆవరణలో గల ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద అడ్డుకొని డ్రైవర్ పై దాడి చేసి వారి వద్ద నుండి 20వేల రూపాయలు వసూలు చేసినట్లు సామాజిక మాధ్యమంలో ప్రచారం కాగా కాంగ్రెస్ నేత తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓ బొలెరో వాహనాన్ని పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేయగా పశువులు తరలిస్తున్న మరో వ్యాను తప్పించుకోవడం వెనక అట్టి కాంగ్రెస్ నేత హస్తం ఉందనే అనుమానాలుండగా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అక్రమ వసూళ్లకు పాల్పడడం మాత్రం సమంజసం కాదని సామజిక మాధ్యమంలో చక్కర్లు కొట్టిన వీడియోల ఆధారంగా అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలుడు కల్యాణం

**వాస్తవం: ఎల్లారెడ్డిపేట**

కార్తీకమాసంలో ప్రతిఏటా జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వేణుగోపాలుడు కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపారు.. ఉదయం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారిని బాలాలయం నుండి డప్పు చప్పుళ్ల మధ్య ఎదుర్కోలు నిర్వహించి ఎల్ల అంగడిబజార్ కల్యాణ మండపానికి తీసుకువచ్చి గ్రామ పురోహితులు,వేద పండితుల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.. అనంతరం కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు అశ్విని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జి.సత్యనారాయణ స్వామి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు .



# మంథని గోదావరిలో స్నానానికి వెళ్లి యువకుడు గల్లంతు

**గాలింపు చర్యలు చేపట్టిన సంబంధిత అధికారులు**

**వాస్తవం:మంథని**

మంథని పట్టణంలోని మర్రివాడకు చెందిన రవికంటి సాయి(30)అనే యువకుడు సోమవారం గోదావరిలో స్నానం చేయడానికి వెళ్లి గల్లంతయ్యాడు. ఈ సంఘటనపై రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆందోళన వ్యక్తం చేస్తూ,గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం వెంటనే గాలింపు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సమాచారం అందుకున్న వెంటనే మంథని పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది,మంథని మున్సిపల్ అధికారులు,రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు ప్రారంభించారు.గల్లంతైన రవి కంటి సాయి ఆచూకీ కోసం గోదావరిలో తీవ్రంగా శోధిస్తున్నారు.మంత్రి శ్రీధర్ బాబు గల్లంతైన వ్యక్తి కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడి ధైర్యం చెప్పి, భరోసా ఇచ్చారు.





# నిర్మల జగ్గారెడ్డితో ప్రచారంలో పాల్గొన్న హబీబా సుల్తానా

**వాస్తవం: జూబ్లీహిల్స్:** ఉప ఎన్నికలలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వి. నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా సోమవారం బోరబండ డివిజన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం ) లోని భరత్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు పంపించిన నిర్మల జగ్గారెడ్డి( టీ ఎస్ ఐ ఐ సి) తో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ ఎండీ.బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా.ఈ కార్యక్రమంలో ఇంచార్జి మహమ్మద్ ముస్తాఫా, (రాష్ట్ర సీనియర్ నాయకులు), బస్తీ అధ్యక్షులు సయ్యద్ ఖయ్యూమ్, ఖలీల్, నాయకులు పాల్గొన్నారు.



హబీబా సుల్తానా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పత్రాల కరపత్రాలను పంచుతూ స్థానికులను కలిసి వి. నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు ముఖ్య అతిథిగా పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి స్థానిక మహిళలను కలిసి 11 వ తారీకు ( నవంబర్ 2025) జరిగే ఉప ఎన్నిక లో హస్తం గుర్తుకే ఓటు వేసి వి. నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.

## పిల్లల ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ

**శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ**



**వాస్తవం: పెద్దపల్లి ఆర్ సీ**

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి వాణిశ్రీ పెద్దపల్లి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర చిల్డ్రన్ హాస్పిటల్ తనిఖీ చేశారు. ఈ ఆసుపత్రి రిజిస్ట్రేషన్ రీన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న సందర్భంగా, హాస్పిటల్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, రికార్డులు,టారిఫ్ లిస్ట్ ప్రదర్శన,బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాణి శ్రీ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ గడువు ముగిసే మూడు నెలల ముందుగానే ఆసుపత్రులు రీన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన తరువాత అప్లై చేసిన పక్షంలో తగిన జరిమానాలు విధించబడతాయని తెలిపారు.అదేవిధంగా అనుమతి లేకుండా ఎటువంటి ఆసుపత్రులు లేదా క్లినిక్స్‌ను నడపవద్దని, అటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వీరితో పాటు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి శివంగారి వెంకటేశ్వర్లు, ఎం .పి. ఎచ్.ఈ. ఓ.,టీట్ల రాజేశం పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ నాయకులు**



**వాస్తవం :బాన్సువాడ**

బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోనాపూర్ దాకయ్య మాట్లాడుతూ...ఈనెల 5వ తేదీన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ డిచ్ పల్లి కి వస్తున్న నేపథ్యంలో బాన్సువాడ డివిజన్ నుంచి భారీ సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దాకయ్య,హన్మాండ్లు,మోహన్,పోషయ్య,బాలరాజు, తీర్మాలాపూర్ పోషయ్య, నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మద్యం సేవిస్తే చర్యలు



వాస్తవం : జగదేవపూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఆవరణలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై కృష్ణారెడ్డి హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల నుండి ఫిర్యాదులు రావడంతో ఆదివారం రాత్రి జగదేవపూర్ మునిగడప, గొల్లపల్లి, అలిరాజ్ పేట గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆకతాయిలు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మద్యం సేవించి అల్లర్లు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. పాఠశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.




# విషం కక్కిన వేమూరి కలం

## పతనావస్థకు రాధాకృష్ణ పాత్రికేయం

### నార్సిసిస్టిక్ డిజాస్టర్ అంటూ వైఎస్ జగన్‌పై అక్కసు

- వేమూరి రాధాకృష్ణది జర్నలిజమేనా?
- 365 రోజులు చంద్రబాబు భజన జగన్ మీద ద్వేషం..ఛీ..ఛీ ఇదేం జర్నలిజం?
- నీతిని వీడి బాబుని భుజానెత్తుకుని
- చెప్పడానికే వేమూరి వారి నీతులు
- తనుకున్నది నార్సిసిస్టిక్ మానస రోగం కాదా?

4లో



కె.ఆర్ ఉన్నమాట

ఆంధ్రజ్యోతి సంస్థల ఎండి వేమూరి రాధాకృష్ణ ఎవరు ఏమనుకున్నా తను మాత్రం ఏపీ సీఎం చంద్రబాబుని 365 రోజులు భుజానికెత్తుకుంటానని తన రాతల ద్వారా ఎప్పటికప్పుడు గొప్పగా నిరూపించుకుంటూనే ఉంటారు. ప్రతీ ఆది వారం వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్రజ్యోతిలో కొత్త పలుకు అనే శీర్షిక పేరుతో రాస్తుంటారు. ఈ కొత్త పలుకు శీర్షికలో కొత్తదనం ఏమీ ఉండదు. ప్రతీ వారం తెలుగు దేశం అధినేత చంద్రబాబు భజన చేయడం..ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మీద ద్వేషం కక్కడం మినహా మరొకటి ఉండదు. వాస్తవానికి వేమూరి రాధాకృష్ణ పూర్వ ఆంధ్రజ్యోతిలో సైకిల్ మీద తిరుగుతూ వార్తలు సేకరించే స్థాయి జర్నలిస్టు అనేది జగమెరిగిన సత్యమే. జర్నలిజంలోకి రాకమునుపు సైకిల్ మీద కిరోసిన్‌ని దొంగతనంగా అమ్ముతుండేవాడినని ఆయనే స్వయంగా ఏదో సందర్భంలో బయటపెట్టారు. ఇంతటి సామాన్య జీవితం నుంచి నేడు ఒకప్పుడు తను పనిచేసిన ఆంధ్రజ్యోతి పత్రికకే అధిపతి అయ్యారంటే ఇందులో వేమూరి రాధాకృష్ణ కృషి ఉందో లేక మరేదైనా మర్మం ఉందో తెలియదు. ఈ విషయం వేమూరి ఏనాడు తన కొత్తపలుకులో రాసుకోలేదు. తన ఎదుగుదలలో ఉన్న మర్మం ఏంటో? తను కష్టపడి ఈ స్థాయికి ఎలా వచ్చానో ప్రపంచానికి తెలిసేవిధంగా ఒకసారి తన కొత్తపలుకులో రాసి ఉంటే బాగుండేది. ఆయన గొప్పతనాన్ని మిగతా పాత్రికేయులు ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరూ స్వంత పత్రికలు నెలకొల్పి వందల కోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించుకుని ఉండేవారు. ఇంకో గమ్మత్తయిన విషయం ఏంటంటే పత్రికల నిర్వహణ లాభాలు తెచ్చే వ్యాపారం కాదు. నిజాయితీగా పత్రికలు నడిపితే ఏ పత్రికకు రూపాయి కూడా లాభం ఉండదు. నిత్యం లక్షలాది రూపాయలు నష్టపోవాల్సిందే. అయితే రాజకీయ నాయకులు తమకు నష్టం వచ్చినా తమకు ఓ మీడియా ఉండాలని వాటిని నష్టాలతో గట్టెక్కిస్తుంటారు. అయితే తాము నిజాయితీ,నిఖార్సు,దమ్మున్న మీడియా అంటూ ఆంధ్రజ్యోతి గురించి గొప్పలు చెప్పుకునే రాధాకృష్ణ అసలు పాత ఆంధ్రజ్యోతిని ఎంతకు కొనుగోలు చేశారు? అప్పుడు ఎంతమంది పెట్టుబడిదారులున్నారు? అందులో తన వాటా ఎంత? ఇప్పుడు పత్రిక లాభాల్లో ఉందా? ఉంటే సంవత్సరానికి ఎంత లాభం? అసలు తన పేరిట విద్యుత్ పవర్ ప్లాంట్ ఎలా వచ్చింది? ఇలా తన ఆర్థిక ఎదుగుదల గురించి పూర్తిగా కొత్తపలుకులో రాయలన్నది మెజార్టీ జనాల అభిప్రాయం. ఆంధ్రజ్యోతికి వేమూరి రాధాకృష్ణ సంపాదకుడు కాదు.. ఆయన యజమాని. ప్రతీ వారం ఆయన రాసే కొత్తపలుకు ఓ జర్నలిస్టుగా కాకుండా ఓ సంపాదకుడిగా కాకుండా రాసేది కేవలం ఒక యాజమాని హెూదాలో మాత్రమే. అంటే రాధాకృష్ణ కథనాలు మీడియా స్వేచ్ఛ ముసుగులో యజమాని రాతలుగా మాత్రమే భావించాలి. ఒక పత్రికకు సంపాదకుడిగా ఎవరున్నా రాధాకృష్ణ మాదిరిగా ఇంతలా దిగజారి రాయరనేది ఏ జర్నలిస్టుని అడిగినా చెబుతారు. అసలు జర్నలిజం విలువలను,కట్టుబాట్లను పూరిగా దిగాజార్చిన వ్యక్తుల్లో ఆంధ్రజ్యోతి ఎండి రాధాకృష్ణదే ప్రథమ స్థానం అనేది జర్నలిస్ట్ సర్కిల్లో విన్పిస్తున్న టాక్. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే వేమూరి రాధాకృష్ణ తన పత్రిక ఆంధ్రజ్యోతిలో ఈవారం కొత్త పలుకు శీర్షికలో రాసిన కథనం జర్నలిజం ఏ స్థాయిలో ఓ వ్యక్తికి అమ్ముడుపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఏపీ సీఎం చంద్రబాబు ప్రయోజనంతోనే వేమూరి రాధాకృష్ణ ప్రయోజనం ముడిపడి ఉంటుందనేది కాదనలేని సత్యం. నిత్యం చంద్రబాబును ఆకాశానికెత్తుతూ ఆయన ప్రత్యర్థులకి మరకలు అంటించడంలో వేమూరిని మించిన కావలి మరొకరు ఉండరంటే అతిశయోక్తి లేదుకావచ్చు. ఎందుకంటే ఈ వారం కొత్తపలుకులో వేమూరి వారు ఓ సైకియాట్రిస్ట్ అవతారమెత్తారు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి నార్సిసిస్టిక్ అనే మానసిక వ్యాధి ఉందని నిర్ధారించారు. గతంలో వేమూరి రాధాకృష్ణ న్యాయవాది అవతారం ఎత్తి వైఎస్ జగన్‌కి పదేండ్ల శిక్ష ఖాయం అంటూ తనే తీర్పులు ఇచ్చిన సందర్భాలు చూశాం. వేమూరి రాధాకృష్ణ తన ఆరాధ్య దైవం చంద్రబాబు కోసం ఏ అవతారమైనా ఎత్తగలడు..ఎంతలా వంగి వంగి భజన అయినా చేయగలడు. ఇందులో తప్పుపట్టాల్సిన అవసరం లేదు కావచ్చు. ఎందుకంటే చంద్రబాబు ఎదుగుదలతోనే తన ఎదుగుదల మిళితమైందనే కృతజ్ఞతా భావం కావచ్చు. సరే.. బాబును ఎంత భజన చేసుకుంటే చేసుకోనీయండి..కానీ ఓ జర్నలిస్టుగా ఉండి మాజీ సీఎం,ఓ పార్టీ అధినేత,గణనీయమైన ఓటు బ్యాంకు ఉండి అత్యధిక ఫాలోయింగ్ ఉన్న నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని పట్టుకుని నార్సిసిస్టిక్ అనే మానసిక వ్యాధి జగన్‌కి ఉన్నదని ఎంత నిర్లజ్జగా తన మీడియా స్వేచ్ఛపేరిట కొత్తపలుకులో రాశారో చూస్తే సభ్యసమాజం ఛీ కొడుతోంది. ఇంత దారుణంగా ఓ జర్నలిస్టు ఓ మాజీ సీఎంని పట్టుకుని తనకి మానసిక వ్యాధి ఉన్నదని కలం మాటున విషం కక్కడం వేమూరిలో వైఎస్ జగన్ మీద ఎంత ద్వేషం ఉందో అర్థం అవుతుంది. నార్సిసిస్టిక్ మానసిక వ్యాధి ఉన్నవారిలో తామే గొప్పవారమని అనుకంటారని,అందరికన్నా తామే అధికులం అనుకుంటారని ఇలా అనేక లక్షణాలను పేర్కొంటూ వైఎస్ జగన్ మీద నిస్సిగ్గయిన జర్నలిజాన్ని చూపెట్టడం ఖండించాల్సిన పరిణామమే. వాస్తవానికి తమ నాయకుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికే ఈ లక్షణాలున్నాయి. అన్నీ తానే కట్టించానని,అంతా తానే అభివృద్ధి చేశానని నిత్యం తన గొప్పలు తానే చెప్పుకుంటూ ఉండటం అందరం చూశాం. మరి ఇలాంటి చంద్రబాబుకు నార్సిసిస్టిక్ లక్షణాలు ఉన్నాయని వేమూరి రాధాకృష్ణ ఎందుకు కొత్తపలుకులో రాయలేకపోయారు? ఎందుకంటే కేవలం చంద్రబాబు తన కులనాయకుడని,తన ప్రయోజనకారి అని. అంతెందుకు వేమూరి రాధాకృష్ణ నీతులు బాగానే చెబుతున్నారు. వాస్తవానికి ఆయనను దగ్గరగా చూసిన వారికి తెలుస్తుంది.. తనకి నార్సిసిస్టిక్ అనే మానసిక రోగం ఉందని. ఎందుకంటే వేమూరి రాధా కృష్ణకు అలివికాని అహంభావం ఉంది. ఆయన చేసే ఇంటర్వ్యూలు చూస్తే ఎవరికైనా ఈ విషయం అర్థమవుతుంది. ఓ సీఎంతో ఇంటర్వ్యూ చేసేటప్పుడు కాలు మీద కాలు వేసుకుని అహంకార పూరిత ప్రశ్నలు అడగటం కూడా నార్సిసిస్టిక్ వ్యాధి లక్షణమే. సినీ హీరోలు,హీరోయిన్లను అడగరాని ప్రశ్నలు అడిగి వెకిలి నవ్వులు నవ్వడం కూడా బాగా ముదిరిన నార్సిసిస్టిక్ మానసిక రోగ లక్షణమే. ప్రభుత్వాలు తన మాటే వినాలని..తాను రాసిందే రాజ్యాంగం అని..తాను చూపిందే సత్యమని వేమూరి రాధాకృష్ణ తనకు తాను గొప్ప జర్నలిస్టుగా భావించుకుంటారు. మరి దీన్ని ఏమనాలి.. నార్సిసిస్టిక్ మానసిక రోగం అనాలా? మరి ఈ వ్యాధి తనకి కూడా ఉందని ధైర్యంగా రాసుకుని ఉండి ఉంటే మిగతా వారికి ఆ వ్యాధి లక్షణం ఉందని రాసిన రాతల్లో నిజం ఉందని అనుకోవచ్చు. తన కుల నటుడు బాలకృష్ణకు నార్సిసిస్టిక్ మానసిక రోగంతోపాటు మెంటల్ సర్టిఫికెట్ ఉన్న విషయం వేమూరి వారు గుర్తెరగాలి. మరి తను నిత్యం భజన చేసే తమ ఇష్ట నేతలకు ఉన్న లక్షణాలను మరచి ప్రతిపక్ష నేతకు మానసిక వ్యాధి ఉందంటూ కొత్త పలుకు పేరిట రాధాకృష్ణ రాయడం నీతిమాలిన జర్నలిజమే. ఇలాంటి జర్నలిజంతో వేమూరి రాధాకృష్ణ యావత్ పాత్రికేయ ప్రపంచాన్ని పతనావస్థకు చేర్చుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు,మీడియా పనిచేయాలి. ప్రజాసమస్యల మీద నిజమైన వాస్తవిక కథనాలను ప్రచురిస్తే పాలకులు తప్పులను సరిచేసుకుని ప్రజలకు మేలు చేస్తారు. అదే జర్నలిజం. మరి వేమూరి రాధాకృష్ణ చేస్తున్నదేంటి? అటు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ మీద నిత్య కథనాలను వండివార్చడం..ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా అదే కథనాలు వండటం చూస్తున్నాం. మరి ప్రజాసమస్యల మీద అధికార పక్షాన్ని ప్రశ్నించాల్సిన మీడియాలు ప్రతిపక్షాల మీద విషం కక్కడం విడ్డూరమే. ఇప్పుడు ఆంధ్రజ్యోతిలో వేమూరి కథనాలు,కొత్తకొత్త చెత్త పలుకులు అనేక వికారాలకు వేదికగా ఉన్నాయి. ఓ వ్యక్తికి ఆ మానసిక రోగం ఉందంటూ ఓ పేజీ కథనం రాసిన పాత్రికేయులు ఎవరైనా ఉన్నారంటే అది వేమూరి వారే కావచ్చు. నిజానికి ఈ వారం కొత్తపలుకు వేమూరిని పూర్తిస్థాయిలో దిగజారుడు జర్నలిస్టుగా నిలబెట్టిందనే విమర్శ సర్వత్రా వ్యక్తమవుతోంది. అయితే ఏపీలో చంద్రబాబు పాలనలో అనేక ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు,మానభంగాలు,నేరాలు జరుగుతున్న సందర్భంలో కావాలనే ప్రజల చర్చను వేరే వైపు మళ్ళించే ఎత్తుగడలో భాగంగానే ఈవారం కొత్తపలుకు శీర్షికలో జగన్‌కి నార్సిసిస్టిస్ అనే మానసిక రోగం ఉందని కథనం రాయడంలో వెనక ఉన్న దురుద్దేశం అని కొందరంటున్నారు. ఇటీవల ఏర్పడిన మొంథా తుఫాన్‌ని సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు కంప్యూటర్ల ముందు కూర్చుని బాగా పనిచేశారని ఓ వర్గం మీడియా చంద్రబాబు ఫొటోలకి ఫోజులిచ్చిన వ్యవహారాన్ని బాగా డప్పుకొట్టడం చూశాం. ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే భారత దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడిని ఎత్తుకోనంతగా చంద్రబాబుని ఓ వర్గం మీడియా ఎంతలా భుజాలకెతుకున్నదో తెల్సుకుంటే ఆశ్చర్యం కల్గించకమానదు. వాస్తవానికి చంద్రబాబు రాజకీయ ఎదుగుదల మొత్తం మీడియా చుట్టే ఉంది. ఓ వర్గం మీడియా తాము తల్చుకుంటే ఎలా ఓ గొప్ప నేతగా తీర్చిదిద్దవచ్చనేది చంద్రబాబు రాజకీయ ఎదుగుదలను చూసి ఓ పాఠంగా చెప్పవచ్చు. ఓ వర్గం మీడియా,ఓ వర్గం మేధావులంతా ఒక ప్రణాళిక ప్రకారం చంద్రబాబుకు కాపు కాస్తూ ఆయనని అధికార పీఠం మీద కూర్చోబెట్టడానికి పడే తాపత్రయం ఆంధ్రజ్యోతి వేమూరి రాధాకృష్ణ రాతల్లో తేలిపోతుంది. ఇలా బాబు ముంగిట వేమూరి తన కలాన్ని తాకట్టుపెట్టి ఎంత డప్పుకొట్టుకున్నా తప్పుపట్టాల్సిన పనిలేదు. ఎందుకంటే తమ ఎదుగుదల..తమ నేతతోనే అనే సత్యాన్ని వేమూరి వారు బాగా వంటపట్టించుకున్నారు కాబట్టే తన కలాన్ని ఎంత నీచస్థితికి దిగజార్చయినా బాబు ముందు వంచగలడు. తమ కులం ప్రయోజనాల కోసం ఎవరికైనా తాకట్టుపెట్టగలడు. అదే వేమూరి రాధాకృష్ణకి తెల్సిన జర్నలిజం అని అంటున్నారు. అయితే ఒక్కటి మాత్రం నిజం..ఇప్పటికే ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న పాత్రికేయంపై ప్రజల్లో విశ్వసనీయత ఏమాత్రం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల్లో జర్నలిజంపై తూ..అని ఉమ్మేసే పరిస్థితిని వేమూరి రాధాకృష్ణ వేగంగా తన రాతలతో తెచ్చిపెడుతుండటం విశేషం. చూడాలి రానున్న రోజుల్లో వేమూరి కొత్తపలుకులో ఇంకెన్ని విషపు రాతలుంటాయో ? మరెన్ని నీతిమాలిన బురదజల్లుడు వ్యవహారాలుంటాయో?..................

మానసాని కృష్ణారెడ్డి
8074124190



# ఢీకొట్టిన మృత్యువు

## చేవెళ్ల వద్ద ఘోర దుర్ఘటన

### ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్.. 19 మంది దుర్మరణం

**ఇద్దరు డ్రైవర్లు సహా ప్రయాణికులు మృతి..ప్రమాదంలో మరో 25 మందికి గాయాలు.. తీవ్రగాయాలపాలై కొందరు.. కంకర లోడ్ మీదపడి ఊపిరాడక మరికొందరు దుర్మరణం ఒకవైపు 8 సీట్లుసహా పూర్తిగా ధ్వంసమైన బస్సు..హైదరాబాద్-బీజాపూర్ హైవేపై మీర్జాగూడ వద్ద ఘటన..ప్రమాదంపై మోదీ, రేవంత్ విచారం..ప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి..రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు..ఆర్టీసీ 2 లక్షలు.. కేంద్రం మరో 2 లక్షల ఎక్స్‌గ్రేషియా**



**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ గేట్ వద్ద సోమవారం తెల్లవారుజామున మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ దుర్ఘటనలో టిప్పర్, బస్సు డ్రైవర్లు ఇద్దరు సహా 19 మంది దుర్మరణం పాలయ్యారు.**









**వాస్తవం : చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ గేట్ వద్ద సోమవారం తెల్లవారుజామున మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో టిప్పర్, బస్సు డ్రైవర్లు ఇద్దరు సహా 19 మంది దుర్మరణం పాలయ్యారు. తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును అతివేగంగా వచ్చిన కంకర టిప్పర్ బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. వికారాబాద్ జిల్లా తాండూరు డిపో ఆర్టీసీ బస్సు (టీఎస్ 34టీఏ6354) తాండూరు నుంచి తెల్లవారుజామున 4:30 గంటలకు 30 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. మార్గ మధ్యలో వికారాబాద్ తదితర బస్టాప్‌లలో ఎక్కిన వారితో కలిపి మొత్తం 72 మంది ప్రయాణికులతో వెళ్తున్నది. చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ గేట్ సమీపంలోని హైదరాబాద్–బీజాపూర్ హైవేపై చేవెళ్ల నుంచి వికారాబాద్‌కు కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ (టీజీ 06టీ3879) వాహనం ఎదురుగా అతి వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టి, దానిపై పూర్తిగా ఒరిగిపోయింది.దానిలో ఉన్న కంకరమొత్తం బస్సులోకి జారింది. దీంతో ఆర్టీసీ బస్సు కుడివైపున 8 వరుసల సీట్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ఆ సీట్లలో కూర్చున్న కొందరు ప్రయాణికులు బలమైన గాయాలతో మరణించగా, మరికొందరు కంకరలో కూరుకుపోయి ఊపిరాడక విలవిల్లాడుతూ చనిపోయారు. బస్సు డ్రైవర్‌తోపాటు టిప్పర్ డ్రైవర్ కూడా దుర్మరణం చెందారు. వీరితోపాటు 17 మంది ప్రయాణికు లు ప్రాణాలొదిలారు. మృతుల్లో 12 మంది మహిళలు ఉండగా, ఆరుగురు పురుషులు, 10 నెలల చిన్నారి ఉన్నారు. మరో 25 మందికి తీవ్రగాయాల పాలయ్యారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, బస్సు పై పడిన టిప్పర్‌ను క్రేన్ సహాయంతో తొలగించి, మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. 14 మందిని చేవెళ్లలోని ప్రభుత్వ, పీఎంఆర్ దవాఖానలకు తరలించగా, మిగతా వారిని హైదరాబాద్‌లోని వివిధ దవాఖానలకు తరలించారు.మరణించిన వారి కుటుంబసభ్యులు తాం డూరు, హైదరాబాద్‌తోపాటు ఆయా ప్రాంతాల నుంచి చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు చేరుకున్నారు. దవాఖాన ఆవరణలో వారి ఆర్తనాదాలు మిన్నంటాయి. చనిపోయిన తమ వారిని తలుచుకొని కన్నీరు మున్నీరుగా విలపించసాగారు. 19 మృతదేహాలకు రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి సమక్షంలో ప్రత్యేక వైద్యబృందాలు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. మధ్యా హ్నం 3 గంటల్లోగా పోస్టుమార్టం పూర్తిచేసిన అధికారులు.. అంబులెన్స్‌ల ద్వారా వారి స్వగ్రామాలకు మృతదేహాలను తరలించారు.మరో గంటలో గమ్యం చేరుకుంటామని ప్రయాణికులు భావిస్తున్న తరుణంలో టిప్పర్ రూపంలో వచ్చిన మృత్యుశకటం 19 మందిని బలి తీసుకున్నది. తెల్లవారుజామున ప్రమాదం జరగడంతో పలువురు ప్రయాణికులు నిద్రలోనే ఉన్నారు. టిప్పర్ బలంగా ఢీకొట్టడంతో నిద్రలో ఉన్న వారు కంకరలో మునిగిపోయి ఊపిరాడక శాశ్వత నిద్రలోకి జారుకున్నారు. మరణించిన వారిలో ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు, అన్నాతమ్ముళ్లు, తండ్రీకొడుకులు ఉన్నారు.చేవెళ్ల ప్రభుత్వ దవాఖానలో పొన్నం ప్రభాకర్‌తోపాటు మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, రాంమోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి మృతదేహాలను పరిశీలించి, బాధిత కుటుంబాలతో మా ట్లాడి ఓదార్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి రూ.5 లక్షలు, ఆర్టీ సీ నుంచి రూ.2 లక్షల చొపున పరిహారం అం దిస్తామని ప్రకటించారు.క్షతగాత్రులకు రూ.2 లక్షల చొప్పున పరిహారంతోపాటు మెరుగైన వైద్యసేవలను అందిస్తామని తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. కోటి చొప్పున పరిహారంతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బాధిత కుటుంబాలు మంత్రులను కోరారు. బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డి, మెతుకు ఆనంద్, కేఎస్ రత్నం, రాజేంద్రనగర్ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్ పటేల్ తదితరులు పరామర్శించారు. మీర్జాగూడ బస్సు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థికసాయం అందజేస్తామని ప్రధాని ప్రకటించారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ దుర్ఘటనలో మరణించిన 19 మందికి సోమవారం ఒక ప్రకటనలో ఆయన సంతాపం తెలిపారు.





# రామునిబండ చూసొద్దాం రండి

**కార్తీక పౌర్ణమికి ముస్తాబైన ఆలయం**
**మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలు**
**వెల సంఖ్యలో భక్తులు హజరయ్యే అవకాశం**
**ఏర్పాట్లు పూర్తి చేశాం..మాజీ సర్పంచ్ కుమార్**





వాస్తవం : జగదేవపూర్

మండలంలోని జంగం రెడ్డిపల్లి సమీపంలోని బండమీద వెలసిన శ్రీ సీతారాముల(రామునిబండ) ఆలయం కార్తీక పౌర్ణమి ఉత్సవాలకు సిద్ధమైంది. వారు బండపై కొలువుదీరడంతో ప్రజలు బండమీది జాతరగా పిలుచుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజు మూడు నుంచి నాలుగు రోజులపాటు ఈ జాతర కొనసాగుతుంది. ఉత్సవాలకు ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. జగదేవపూర్ , తీగుల్ కొండపాక కుకునూరుపల్లి, ములుగు, మర్కూక్, వర్గల్, గజ్వేల్, చేర్యాల, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట, తుర్కపల్లి మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుంటారు. ఆలయం ఎదుట భాగంలో ఉన్న గుండంలో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటే సర్వరోగాలు నయమవుతాయని భక్తుల నమ్మకం. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. కార్తీక పౌర్ణానికి ఒక రోజు ముందే భక్తులు ఆలయం వద్దకు చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేసి సూర్యోదయానికి ముందే మేలుకొని గుండంలో స్నానాలు చేసి స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకుంటారు. అధిక సంఖ్యలో రానున్న భక్తులు కొండపోచమ్మ ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలోనే రామునిబండ ఆలయం ఉండడంతో అక్కడికి వచ్చే భక్తులు ఆరోజు తప్పకుండా స్వామి అమ్మవార్లను దర్శించుకుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ అర్చకులు నరసింహచార్యులు తెలిపారు. మంగళవారం నుంచి గురువారం వరకు జాత ర కొనసాగుతుందని ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలి పారు. పౌర్ణమి రోజు ప్రారంభమయ్య బండమీద నిల యం ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూ స్తామని, మూడు రోజులపాటు వేలాది మంది భక్తులు త రలివస్తారని మాజీ సర్పంచ్ కుమార్ తెలిపారు.



## బస్సు సౌకర్యాల కొరకు వినతి



బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్

వాస్తవం : కాటారం

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్టీసీ డిపో మేనేజర్ ను కలిసి మహాముత్తారం మండలం పరిధిలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్.మోడల్ స్కూల్ హాస్టల్ నిర్మాణం లేకపోవడంతో విద్యార్థులు ప్రతిరోజు రాకపోకలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.పోలారం, ములుగుపల్లి, స్థంభంపల్లి, వాజీనేపల్లి గ్రామాల మీదుగా విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలి.సింగారం నుండి బోర్లగూడెం, స్థంభంపల్లి, రెగులగూడెం, పెగడపల్లి గ్రామాల మీదుగా విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండడంతో ఆ మార్గంలో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలి.మహాముత్తారం మండల కేంద్రానికి నిత్య బస్సు సౌకర్యం ఈ విషయాలను వివరంగా వివరించి అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యదర్శి బానోత్ సిల్వ రాజ్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు దామారాంపల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం చెన్నూర్ అధ్వర్యంలో నాద ఎక్కాహం



వాస్తవం : చెన్నూర్ ఆర్ సి

అంబ అగస్తేశ్వర ఆలయము చెన్నూరు నందు ప్రతి సంవత్సరము వైకుంఠ చతుర్దశి ని పురస్కరించుకొని పద్మశాలి సంఘం చెన్నూర్ వారు నాద ఎక్కాహం భజన కార్యక్రమము చేయడము కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవరము ఉదయం 10 గంటల 45 నిమిషాలకు కలస స్థాపన కార్యక్రమం మొదలై మరుసటి రోజు మంగళవారము మధ్యహ్నాము 12 గంటలకు అంటే 24 గంటలు నాద ఎక్కహా భజన జరిగి కార్యక్రమము ముగియును. ఈ భజన కార్యక్రమానికీ పద్మశాలి కుల బాంధవులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు. ఈ పూజ కార్యక్రమము అనంతరము పద్మ శాలి కల్యాణ మంటపము చెన్నూరు నందు అన్న ప్రసాద వితరణ కార్యక్రమము ఉంటుంది అని పద్మ శాలి సంఘం చెన్నూరు వారు తెలియజేసారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు పేరాల సుదర్శన్, ఉపఅధ్యక్షులు గుండెటి మధు, ప్రధాన కార్యదర్శి వెంగళ ఉదయ్, కోశాధికారి చెడే తిరుపతి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మార్కండేయ. పద్మశాలి.

## హరీష్ రావును పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



వాస్తవం : జగదేవపూర్

మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందీ సోమవారం రోజున హరీష్ రావును హైదరాబాద్ కోకాపేటలో గల వారి నివాసంలో జగదేవపూర్ మండల్ బీజీ వెంకటాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించారు పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి చెక్కల పరమేష్ ముదిరాజ్, కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ చెక్కల నరేష్ ముదిరాజ్ , బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు, చెక్కల రమేష్ ముదిరాజ్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , కరుణాకర్ ముదిరాజ్, మల్లేశం ముదిరాజ్ , , మహేష్ కుమార్ ముదిరాజ్,,, భాస్కర్ ముదిరాజ్,, బాల్ నర్స్ ముదిరాజ్ , ఎర్ర రాజు ముదిరాజ్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్),కేజీబీవి లలో ఖాళీ సీట్ల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

జిల్లాలోని కేజీబీవీ,ఆదర్శ పాఠశాలల్లో(మోడల్ స్కూల్) 6 వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాళీ సీట్ల భర్తీ కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.కేజీబీవీ,ఆదర్శ పాఠశాలల్లో(మోడల్ స్కూల్) 6 నుంచి 12వ తరగతి వరకు చాలా సీట్లు 10% వరకు ఖాళీగా ఉన్నాయని,ఆసక్తి అర్హత గల విద్యార్థులు సీట్ల కోసం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తుల సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మసుకబారిన మహతి ఆడిటోరియం

## 11 నెలలుగా అందుబాటులోలేని మహతి ఆడిటోరియం కోట్లు పెట్టి కట్టిన భవనాన్ని కొనసాగించలేకపోతున్న అధికారులు



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ పట్టణంలో అత్యాధునిక కట్టడాలతో 2019 లో నిర్మించిన మహతి ఆడిటోరియం గత 11 నెలలుగా నిరుపయోగంగా, చెత్తా చెదారంతో ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్న ఆడిటోరియాన్ని వెంటనే పున:ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి సోమవారం మహతి ఆడిటోరియం దగ్గర ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సంసర్భంగా పొన్నాల కుమార్, ఏగొండ స్వామి మాట్లాడుతూ... గత ప్రభుత్వం 2019 సంవత్సరంలో 19.47 కోట్ల రూపాయలతో 2 ఎకరాల విస్తీర్ణంలో 1100 మంది కూర్చునే విధంగా విశాలవంత మైన హాల్,200 మంది కూర్చునే విధంగా మిని హాల్ ను వివాహాలు, ప్రభుత్వ, కార్పోరేట్ ఈవెంట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వాటికీ అనుకూలంగా నిర్మించబడిందన్నారు. ఈ మహతి ఆడిటోరియం ను లిజ్ కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి ప్రతినెల 1,80,000 రూపాయల అదాయం కుడా వస్తుండేదన్నారు. గత 11 నెలలుగా ఆడిటోరియం అందుబాటులో లేకపోవడం వలన ప్రభుత్వ ఖాజానికి, ప్రజలకు తీవ్రనష్టం జరుగుతున్నందున వెంటనే ప్రారంభించి ప్రజలకు ఆడిటోరియాన్ని అందుబాటులోకి తెవాలని డిమాండ్ చేశారు.

# కాటారం మండలంలో విస్తృతంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని ఆదివారంపేట్, పరికిపల్లె, ప్రతాపగిరి, మద్రిపల్లె గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రాముఖ్యతను రైతులకు, పశుపోషకులకు వివరించారు. ఈ టీకాల కార్యక్రమం మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, మెరుగు కిషన్, సుల్తానా బేగం, గోపాలమిత్ర శ్రీనివాస్, పశుమిత్ర నజీమా పాల్గొన్నారు. మొత్తం 425 గేదెలకు, 155 గోజాతి పశువులకు టీకాలు వేశారు. ఇప్పటివరకు మండలంలో 5200 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినట్లు అధికారులు తెలిపారు.

# ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు మద్దతుగా ఎమ్మార్వోకు వినతి



వాస్తవం : వలిగొండ

మండల కేంద్రంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి & ధర్మసమాజ్ పార్టీ బీసీ సంఘాల మద్దతుతో వలిగొండ తహసిల్దార్ దశరథకు రిప్రజెంటేషన్ ఇచ్చారు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కో కన్వీనర్ ఎర్ర రాకేష్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన 42% బీసీ రిజర్వేషన్స్ అమలు గురించి వెనువెంటనే ప్రభుత్వం రాష్ట్రపతి ఆమోదం పొందేలా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఈ శీతాకాల సమావేశంలో 9 షెడ్యూల్లో చేర్పించి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు ద్రైవ శాసనమైన పార్లమెంట్లోనే చట్టం చేసి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజలకు బహుమానంగా ఇవ్వాలని ,బీసీలకు 42% చట్టసభల్లో స్థానిక సంస్థల్లో ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా రిజర్వేషన్లు కేటాయించి బీసీలను వెనుకబడి ఉన్నటువంటి వర్గాలన్నిటిని బీసీ క్లాసిఫికేషన్ ద్వారా సమన్యాయం జరుగుతుందని బడ్జెట్లో కూడా వారి కేటాయించిన బడ్జెట్ పూర్తిగా విడుదల చేసి వారిని ఆర్థికంగా బలపరచాలని ఈ ప్రక్రియను వేగవంతం చేయకుంటే ధర్నాలు రాస్తారోకోలు నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించరూ ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి పబ్బు సురేందర్ గౌడ్ ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు బందెల రవి మహారాజ్ బాధ్యులు ,స్వామి ,సురేష్ పరశురాం ,నవీన్, సాయితేజ ,మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, కలెక్టర్ సత్య శారద పంట నష్టం పరిశీలన



వాస్తవం : రాయపర్తి

వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేయడం, ధాన్యం తక్షణమే కొలిచేలా, చెల్లింపులు సమయానికి జరగాల్సిన చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై కలెక్టర్ ముఖ్యంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ, బరువులు కొలిచే యంత్రాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉన్నట్లు సూచించారు. అలాగే రైతులకు తేమ శాతం నాణ్యత ప్రమాణాలపై పాఠాలు అందించి అవగాహన కల్పించాల్సిన పరిస్థితి ఉందని చెప్పారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొండూరు ఉకల్ గ్రామాలలో పంటలకు జరిగిన నష్టం జిల్లా కలెక్టర్ పరిశీలించి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు చెరువులు కాజ్వే స్థితి ప్రజల రాకపోకలకు అంతరాయం రాకుండా ఇరిగేషన్ ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయం చేసి కాజ్వే, బ్రిడ్జిల ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# పడకేసిన ప్రత్యేక పాలన

## సమస్యలను విన్నవించుకుంటున్నా పట్టించుకోని ప్రత్యేక అధికారులు



వాస్తవం : రాజేంద్రనగర్

ప్రత్యేక పాలనలో పడకేసిన సమస్యలతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా పరిస్థితులు దాపురించాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ గ్రామంలో తిష్ట వేసిన సమస్యలను అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా మాజీ వార్డు మెంబర్ మన్మోమోహన్ మాట్లాడుతూ. ..కిస్మత్పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పక్కకు ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లను ఏడాది క్రితమే నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాల కోసం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లకు అడ్డంగా రోడ్డును తవ్వి మట్టిని పోసారని ఆరోపించారు. ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని ఇలాంటి పనులు ప్రత్యేక అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రోడ్డును తవ్వి అస్తవ్యస్తంగా వదిలివేయడంతో ప్రజాధనం వృధాతో పాటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో పింఛన్లు, రేషన్ కార్డుల విషయంలో అర్హులైన పేదలకు న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా గుంతలమైన రోడ్ల గురించి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయారు. కిస్మత్పూర్ గ్రామంలోని వివేకానంద స్టాచు వద్ద గుంతల మయమైన రోడ్డుతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకోనే నాధుడే లేకపోవడం శోచనీయమని అన్నారు. కిస్మత్పూర్ గ్రామం అంబేద్కర్ విగ్రహం నుంచి పోచమ్మ దేవాలయం వరకు ధ్వంసమైన రోడ్లు ప్రమాదాలకు నిలయంగా మారాయని చెప్పారు. కార్పొరేటర్ల పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉన్న సమస్యలు ప్రత్యేక అధికారుల పాలనలో కూడా అవే సమస్యలు ఉన్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని తహసిల్దార్‌కు వినతిపత్రం

వాస్తవం : కాటారం

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మహాముత్తారం మండల తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు.సంస్థ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్ నం. 3, 4 ద్వారా మార్చి 2025లో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించినప్పటికీ, గవర్నర్ ఆమోదం తర్వాత బిల్లు కేంద్రానికి పంపబడిన తరువాత గత ఏడు నెలలుగా తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడానికి పెండింగ్‌లో ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 9 వ షెడ్యూల్‌లో చేర్చే బాధ్యతను తీసుకోవాలని, రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును చేర్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అలాగే కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రూ.20,000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించినప్పటికీ, మొదటి సంవత్సరంలో కేటాయించిన రూ.9,200 కోట్లలో కేవలం రూ.2,068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్‌లో చేసిన అన్ని హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ అందె భాస్కర చారి, బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ ముఖ్యర వెంకట స్వామి, బీసీ నాయకులు ఓదెల ప్రవీణ్, సంగం సాహిత్ తదితరులు పాల్గొన్నారు.



# దాతృత్వాన్ని చాటిన మరిపెడ సీఐ

షూస్ లేకుండా నడిచే పాఠశాల పిల్లలను చూసి చలించిన ఇన్స్పెక్టర్
130 మంది విద్యార్థులకు సొంత ఖర్చులతో షూస్ వితరణ
పిల్లల కళ్లలో ఆనందం



వాస్తవం : మరిపెడ

పోలీసు లు లాఠీలకు పని చెప్తూ దోషుల పట్ల కఠినంగా ఉండటమే కాదు..పేదరికాన్ని చూసి చలించే హృదయాన్ని కలిగి ఉంటారని నిరూపించారు మహబూబాబాద్ జిల్లా మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్..మరిపెడ మండలం సీతారాం పురం పాఠశాలలో చదివే విద్యార్థులు రోజు షూస్ లేకుండా కాలి పాదాలతో పాఠశాలకు వెళ్తున్నారని సమాచారం అందుకున్న మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ వెంటనే పాఠశాలకు చేరుకున్నారు.పేదరికంలో ఉన్న పిల్లలను చూసి చలించిన సీఐ రాజ్ కుమార్ 130 విద్యార్థులకు షూస్ తెప్పించి దగ్గర ఉండి విద్యార్థులకు అందచేసి విద్యార్థుల కళ్లలో ఆనందం చూశారు.పాఠశాలకు చేరుకొని పిల్లల పరిస్థితిని విని షూస్ వితరణ చేసిన సీఐ రాజ్ కుమార్ ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా...శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

వాస్తవం : వలిగొండ

జిల్లాలోనిప్రసిద్ధపుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరిలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం వెంకటాపురం గ్రామంలో 31 వ తారీకు నుండి 5.వతారీఖువరకునిర్వహి స్తున్నబ్రహ్మోత్సవాల లో భాగంగా సోమవారం స్వామి వారిని వాడ వీధులలో ఊరేగించి ఆలయ అధికారులు ఎదురుకోళ్ల కార్యక్రమం నిర్వహించి కార్యక్రమం నిర్వహించి స్వామివారిని అమ్మవారిని బాజా భజంత్రిలతో కళ్యాణ మండపం వద్ద తోలుకొని వచ్చి తిరుకల్యాణం అంగరంగ వైభవంగా భక్తుల కనుల పండగ నిర్వహించారు ఈ కళ్యాణ మహోత్సవం లో ప్రజాప్రతినిధులు భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆర్డీవో శేఖర్ రెడ్డి విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకుని ఎంపీ నిధులు ద్వారా మంజూరైన 10లక్షల నిధులతో ఘాట్ రోడ్డుకు ఇరువైపుల నిర్మించిన రేలింగ్ ను ఆవిష్కరించడమైనది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి కార్యనిర్వహణ అధికారి మోహన బాబు ,ధర్మకర్తలు శ్రీ కొడితాల కరుణాకర్, శ్రీ అర్రూర్ వెంకటేష్, శ్రీ రేఖల ప్రభాకర్,శ్రీ బండి రవికుమార్, శ్రీ గుండు జగన్ మోహన్ రెడ్డి, శ్రీ అంబాల ఊషయ్య, శ్రీ ఈతాప రాములు, శ్రీమతి జక్కుల కేతమ్మ, శ్రీ మైసోళ్ళ వెంకటేశం, శ్రీ కొమిరె బాలేశ్వర్, శ్రీ కందుల శ్రీను, స్థానిక ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అర్చకులు సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అన్నపూర్ణ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



వాస్తవం : ఉప్పల్

మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,మంచినీటి సరఫరా,సీసీ రోడ్డు నిర్మాణాలకు సంబంధించి స్థానిక నాయకులతో, సోమవారం కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.ఈ సందర్భంగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ, ఉప్పల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్డులకు సంబంధించి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులకు మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహ గౌడ్,సంజయ్ నాయక్, ప్రేమ్ సాగర్,చంద్రశేఖర్,ప్రసాద్,రాజమల్లు,రాజలింగం,కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని కృష్ణ నేచరల్ ఫ్యాక్టరీ లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రంను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు సోమవారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోంది. ఒక క్వింటాల్ పత్తిని 8,110కు కొనుగోలు చేస్తోంది అని తెలిపారు. రైతులకు న్యాయమైన ధర, పారదర్శక కొనుగోలు, సకాలంలో బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి రైతు ధైర్యంగా పత్తి విక్రయించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా మార్కెట్ కమిటీ అధికారిణి, మార్కెట్ చైర్మన్ సౌజన్య రమేష్ ఓబీసీ రాష్ట్ర నాయకుడు సాయి పటేల్, మార్కెట్ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, సింగిల్ విండో చైర్మన్ సీనూ పటేల్, మండల పార్టీ అధ్యక్షుడు సాయిలు,రమేష్ వటనల్ వార్, మీర్జాపూర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్,కొంద గంగాధర్,హన్మాండ్లు స్వామి, గోపి,నగేష్ పటేల్,బాలు షిండే ఇక ఫ్యాక్టరీ యాజమాని రాజేష్ కాకని, మార్కెట్ అధికారులు, సూపర్వైజర్లు, రైతులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## మానాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



### లాంఛనంగా ప్రారంభించిన రుద్రంగి ఏఎంసీ చైర్మన్ చే లకల తిరుపతి

వాస్తవం : రుద్రంగి

రుద్రంగి మండలము మానాల గ్రామములో రైతు వేదిక వద్ద డీసీఎంఎస్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేసినటువంటి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అలాగే తెలంగాణ స్టేట్ కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లకు రైతులు సంతోషంతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలపతి,జక్కు మోహన్ వంశీ లింగారెడ్డి డైరెక్టర్స్ రవీందర్ రెడ్డి, లక్ష్మీనరసయ్య కీమ గంగారం మదన్లాల్ మోహన్ నాయక ఏలేటి చిన్నారెడ్డి మదన్ లాల్ అడ్డాబోర్ రాజు స్కూల్ తండ రామదాస్ రూపుల నారాయణ కిషన్ నాయక్ రాములు దైవ తిరుపతి, మోహన్, లకవత్ బాలు తదితరనాయకులు రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతు కోసం కార్యదర్శికి వినతి



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు గ్రామ కార్యదర్శికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రానున్న జనవరి మాసంలో ఎల్లమ్మ సిద్ధోగం బోనాలు నిర్వహించనున్నామని, వెంగల్ రావు చెరువు మత్తడి నుండి రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఉన్న రోడ్డు గుంతలమయంగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉందని, మరమ్మతులు చేయాలని, ఇప్పటికే మంజూరైన రోడ్డు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. బోనాల పండగ దృష్ట్యా రోడ్డు బాగు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గీత కార్మిక సంఘం సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.






## ఉమేన్స్ క్రికెట్ వరల్డ్ కప్ కైవసంతో ఉప్పల్‌లో విజయోత్సవ సంబరాలు

### గజ్జెల సత్యరాజ్ గౌడ్

వాస్తవం : ఉప్పల్

ఇండియా ఉమేన్స్ క్రికెట్ జట్టు సౌత్ ఆఫ్రికా జట్టుపై ఫైనల్స్ లో విజయ కేతనం ఎగరవేసి వరల్డ్ కప్ ను కైవసం చేసుకున్న సందర్భంగా గజ్జెల సత్యరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో, సోమవారం ఉప్పల్ లో విజయోత్సవ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా సత్యరాజ్ గౌడ్ మాట్లాడుతూ,47 సంవత్సరాల చిరకాల వాంఛ అని,140 కోట్ల దేశ ప్రజల ఆకాంక్ష అని,భారత మహిళా క్రికెట్ జట్టు గెలుపొందడం దేశానికే గర్వకారణం అని,భారత జట్టు యాజమాన్యానికి క్రీడాకారిణులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ముఖ్యంగా ఫైనల్ మ్యాచ్ లో శాఫాలివర్మ,దీప్తి శర్మ వీరోచిత పోరాటమే గెలుపుకు నంది పలికిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రఘురాం,వేముల తిరుపతి రెడ్డి,అన్న బాల



కృష్ణ,జాజుల నాగేష్ గౌడ్,శ్రీనివాస్ చారి,శ్రీహరి గౌడ్,సాయి,అల్వాల్ నాగరాజు,పొట్లూరి లక్ష్మణ్,వెంకటేష్ పటేల్,శ్రీనివాస్ గౌడ్,మోహన్ రెడ్డి,బిక్షం రెడ్డి,రవీందర్ రెడ్డి,కొనని అంజిరెడ్డి,జగన్,అశోక్,నవీన్,కంకణాల యదగిరి గిరి,జంగారెడ్డి,నాగేష్ గౌడ్,కొత్తగట్టు శ్రీనివాస్ చారి,కృష్ణ,వినోద్,జితేంద్ర ఉషారాణి,సుభాషిణి,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐలో చేరిన యువత

వాస్తవం : మంచిర్యాల ప్రతినిధి

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని భగత్ సింగ్ భవన్ లో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తాండూర్ మండల సమావేశం సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ అధ్యక్షతన నిర్వహించగా,ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి నామాడుగు లక్ష్మణ్ హాజర య్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు,యువకులు పెద్ద సంఖ్యలో చేరగా వారికి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ...దేశ భవిష్యత్తు యువతరం మీదనే ఆధారపడి ఉందని,ప్రజాస్వామ్య సిద్ధాంతాలను అనుసరించి, అన్యాయాలను,అక్రమాలను ఎండ కడుతూ,సమాజ శ్రేయ



స్సు కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా స్థాయి నాయకులు,కార్యవర్గ సభ్యులు,మండల స్థాయి నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందజేత

వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్లో ఇతర జిల్లాలకు చెందిన రైతుల నుంచి కూడా పత్తి కొనుగోలుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జిన్నింగ్ మిల్లుల యాజమానులు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం అందజేశారు. మద్నూర్లో పెద్ద ఎత్తున పత్తి కొనుగోలు చేసే సామర్థ్యం గల మిల్లులు ఉన్నాయని, కేవలం రెండు జిల్లాల నుంచే సరిపడా పత్తి రాదని వారు ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.



## భక్తిశ్రద్ధలతో జోగినాథ స్వామి గుట్ట గిరి ప్రదక్షిణ

### భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు

వాస్తవం : అందోలు

కార్తీక మాసం రెండవ సోమవారం పురస్కరించుకుని జోగిపేట జోగినాథ స్వామి గిరి ప్రదక్షణ అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. సోమవారం ఉదయం 5 గంటలకు స్వయంభు జోడు లింగాల రూపుడు శ్రీ జోగినాథ స్వామి వారికి సామూహిక పంచామృత అభిషేకం చేసిన భక్తులు అనంతరం శ్రీ జోగినాథ స్వామి గుట్ట గిరి ప్రదక్షిణ చేశారు. విశేష అలంకార రూపుడు అయిన శ్రీ జోగినాథ స్వామి దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు మడుపతి బద్రప్ప, సిద్దిశ్వర్ పూజ కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు .కార్తీక మాసం కావడం తో



భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. స్వామి వారి ఆలయం ఆవరణలో ప్రతి రోజు దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం స్వామి వారికి పల్లకీ సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# గోదారి పల్లె బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి




## పి డి ఎస్ యు

వాస్తవం : మంచిర్యాల ప్రతినిధి
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పౌనూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని ఎస్సీ కాలనీ లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు గోదారిపల్లె నుండి ఎస్సీ కాలనీకి రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ అన్నారు. గోదారిపల్లె నుండి వచ్చే మార్గంలో చెరువు మత్తడి ఉండటం వల్ల వర్షాల ప్రభావంతో ప్రతి సంవత్సరం మత్తడి నుండి వరద నీరు ఎక్కువ రావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు,ఎదుర్కొంటున్నారు.విద్యార్థులతో పాటు గ్రామస్థులు కూడ మత్తడి వల్ల ప్రతి సంవత్సరం ఇబ్బంది ఎదుర్కొనే పరిస్థితి ఉన్నది.కాబట్టిఉన్నత అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యను పరిష్కరించాలని అన్నారు.దీని పై స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు ) నాయకులు తెలియజేశారు.

# బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత



## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి
జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం అద్వర్యంలో సోమవారం అయ్యప్పగుడి చౌరస్తాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి మాట్లాడుతూ,బాల్య వివాహాలు చేయడం,ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు.ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు.హెల్ప్ లైన్ నంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత,అకౌంటెంట్ సమత, సఖి సిఏ స్వప్న, ఐసిపిఎస్ (పిఓఎన్ఐ) కనకరాజు మరియు సిబ్బంది,నషా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల,పోలీస్ సిబ్బంది మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో 3వ గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్న డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్

## మంత్రి అజారుద్దీన్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు ప్రదానం



వాస్తవం : మంచిర్యాల ప్రతినిధి
మంచిర్యాల జిల్లా భీమవరం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కి అత్యంత ప్రతిష్టాత్మకమైన "ప్యారడైజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ ఆఫ్ ది ఇయర్ 2025"డాక్టర్ పట్టా పురస్కారం లభించింది.ఈ గౌరవాన్ని "ది ఇండియన్ ప్యారడైజ్ వరల్డ్ బుక్ ఆఫ్ అవార్డు "ప్రదానం చేసింది.ఒక దశాబ్దానికి పైగా సుదీర్ఘ కెరీర్‌లో, ఆయన అత్యుత్తమ వృత్తిపరమైన విజయాలు , దూరదృష్టి గల నాయకత్వం, వివిధ రంగాల్లో ఆయన చేసిన విలక్షణ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందుకున్నారు. సంస్థల్లో సమానత్వం, సమగ్రత సంస్కృతిని నెలకొల్పడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ వృత్తిపరంగానే కాక, సామాజిక సేవ, విద్యా రంగాల్లో విశేష కృషి చేశారు.ప్రభుత్వ సహకారంలో అద్భుతమైన కృషికి గాను,తెలంగాణ రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా 3వ డాక్టర్ అవార్డు తీసుకున్న సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా సోమవారం సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ.. సామాజిక సేవలో విశేషంగా కొమ్ము డాక్టర్ అశోక్ యాదవ్ నిలిచాడు.విద్యార్థి దశ నుండే సామాజిక సేవా కార్యక్రమాలపై ఆసక్తి.. ఆ విద్యార్థికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చి పెట్టింది. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన పెంచుకుని వాటిపై కొంతమంది కైనా ఉపయోగపడే విధంగా అవగాహన కల్పించడంలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాడు. భీమారం మండలం కేంద్రంలో కరోనా కోవిడ్ 19 సమయంలో నిత్యవసర సరుకులు,నిరుపేదలకు వృద్ధులకు కష్టకాలంలో ఉన్న వారికి దాదాపు 25 వేల మందికి సహజ సహకారాలు అందించారు. ఆయన సామాజిక సేవలను గుర్తించి,"ది ఇంటర్నేషనల్ ఏషియన్ కల్చర్ యూనివర్సిటీ మొదటి గౌరవ డాక్టరేట్ అవార్డు పట్టా 2023 "లో ఇచ్చారు. మరో సంవత్సరం "ది గ్లోబల్ అసోసియేషన్ జర్మనీ యూనివర్సిటీ 2024"లో రెండవ డాక్టరేట్ పట్ట ప్రధానం చేశారు. అలాగే మూడవ డాక్టరేట్ "ది పారడైజ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు సంస్థ 2025 "లో అందించారు. ఇందుకుగాను హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో మాజీ భారత క్రికెటర్ కెప్టెన్, తెలంగాణ రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ చేతుల మీదుగా మూడవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు.అనంతరం డాక్టర్ అశోక్ యాదవ్ మాట్లాడుతూ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేసినందుకుగాను నాకు డాక్టరేట్ అవార్డులు ప్రధానం చేసిన యజమాన్యాలకు, ఏమేమి కూడా నన్ను ప్రోత్సహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రి బృందానికి ఎమ్మెల్యేలకు మంత్రి అజారుద్దీన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంకే రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని తాసిల్దార్‌కు వినతిపత్రం



వాస్తవం : కాటారం
కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మహాముత్తారం మండల తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు.సంస్థ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్ నం. 3, 4 ద్వారా మార్చి 2025లో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించినప్పటికీ, గవర్నర్ ఆమోదం తర్వాత బిల్లు కేంద్రానికి పంపబడిన తరువాత గత ఏడు నెలలుగా తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడానికి పెండింగ్‌లో ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి 9 వ షెడ్యూల్‌లో చేర్చే బాధ్యతను తీసుకోవాలని, రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును చేర్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అలాగే కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో ప్రభుత్వం బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రూ.20,000 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించినప్పటికీ, మొదటి సంవత్సరంలో కేటాయించిన రూ.9,200 కోట్లలో కేవలం రూ.2,068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. బీసీ డిక్లరేషన్‌లో చేసిన అన్ని హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ అందే భాస్కర చారి, బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ ముఖ్యర వెంకటస్వామి, బీసీ నాయకులు ఓదెల ప్రవీణ్, సంగం సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ



వాస్తవం : ఎండపల్లి
ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని జడ్పీ హై స్కూల్లో సోమవారం రోజున పీసీసీ నెంబర్ ఉమ్మడి వెలగటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి , జగిత్యాల ప్రముఖ వైద్యుడు రాష్ట్ర ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డిగురువారెడ్డి మాజీ సింగిల్విండో చైర్మన్ డి రాజరెడ్డి సహకారంతో ఈరోజు 65 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేయడం పట్ల గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు
### ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్



**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన గుండ.రమేష్ తను కల్లు గీత కార్మికుడనని ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం కలిగిందని తనకు పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎక్సైజ్ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బి.వికుమార్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామానికి చెందిన ఎం.సమ్మక్క ఒంటరి మహిళ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన డి.శంకరయ్య హనుమాన్ దేవాలయం దగ్గర రెండు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది చేస్తున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా ఎక్సైజ్ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం పొత్తూరు గ్రామానికి చెందిన బండారి వెంకన్న గౌడ్ ఇటీవల అకాల మరణం పట్ల బాల్యమిత్రులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ యజమాని అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని పేర్కొంటూ, బాల్యమిత్రుల 94-95 బ్యాచ్ పదవ తరగతి స్నేహితులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.28,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిత్రుడు తిప్పారపు నాగరాజు మాట్లాడుతూ,ఇలాంటి దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకున్నప్పుడు మా స్నేహితులు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, మానసిక పరంగా కూడా ధైర్యం చెప్పడంలో భాగస్వామ్యం అవుతారని అన్నారు. గల్ఫ్ దేశాల నుండి దేశంలోనూ సహాయం పంపిన ప్రతి ఒక్క స్నేహితునికి బాధిత కుటుంబం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితురాలు నిర్మల, స్నేహితులు దామర శ్రీను, బీరయ్య, రవీందర్ రెడ్డి, బిక్షపతి,మోహన్ రెడ్డి,కొండయ్య, తిరుపతి రెడ్డి, స్నేహితులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మిక కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం

### జిల్లాలో 1కోటి48 లక్షల పిల్లలు విడుదల చేస్తాం
### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### మల్కపేట రిజర్వాయర్ లో ఉచిత చేపపిల్లల విడుదల
### హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**వాస్తవం : కోనరావుపేట**

మత్స్య కార్మిక కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారని తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని 456 చెరువుల్లో రూ. కోటి 78 లక్షల విలువైన 1కోటి 48 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నిర్వహించనున్నామని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్లో మొత్తం 7 లక్షల 50 వేల చేపపిల్లలు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 80 నుంచి 100 ఎం ఎం సైజ్ ఉన్న 1,74, 674 చేప పిల్లలు పోశారు. మత్స్య కారులకు ఉపాధి కల్పించేందుకు కేజ్ కల్చర్, ఇతర విధానాలు అమలు చేస్తామని వివరించారు.ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట మండలంలోని గ్రామాల పొలాలకు సాగు నీరు విడుదల చేశామని గుర్తు చేశారు. మల్కపేట రిజర్వాయర్ పైకి వెళ్లే సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.జిల్లా ఇంఛార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ.... ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మల్కపేట జలాశయంలో 7 లక్షల 50 వేలకు పైగా చేప పిల్లలను విడుదల చేయడానికి సన్నాహాలు చేయడం జరిగిందని తెలిపారు. వంద శాతం సబ్సిడీతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో వచ్చే 10 రోజుల్లోగా చేప పిల్లలను విడుదల చేస్తామని అన్నారు. దీనికోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి సాధించడం కోసం ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్ డి ఒ రాధాభాయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, డీపీఓ అఫ్జల్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూమిని కబ్జా చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



### తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్

**వాస్తవం : నిర్మల్ ప్రతినిధి**

నిర్మల్ జిల్లా సోన్ మండలం పాక్ పట్ల గ్రామంలోని దళితుల భూమిని కబ్జా చేసి మట్టి రోడ్డు వేసిన గ్రామ వీడీసీ సభ్యుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సోమవారం రోజు ప్రజావాణిలో జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో కలెక్టర్ కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులకు అండగా నిలవాల్సిన ఎస్సై వీడీసీ ప్రలోభాలకు లొంగి బాధితుల పైన వారి పక్షాన నిలిచిన అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుల పైన బైండోవర్ కేసులు వేయడం వారిని బెదిరించడం అన్యాయమని ఇది పూర్తిగా దళితుల పక్షాన ప్రశ్నిస్తున్న నాయకుల నోరు నొక్కేయడానికి జరుగుతున్న కుట్ర అని అన్నారు, దీనిపై ఎస్సీ ఎస్టీ కమిషన్ కి మరియు మానవ హక్కుల సంఘానికి బాధితులతో కలిసి వెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుంటోల్ల వెంకటస్వామి మాట్లాడుతూ దళిత రైతుల పట్టా భూమిని ఆక్రమించిన వీడీసీ సభ్యులపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు కొంతం మురళీధర్ , జిల్లా ఉపాధ్యక్షుడు కొంతం శ్రీనివాస్, మదస్తు భూమేష్, బక్కూరి రవీందర్, భూమేష్, మరియు బోర ముత్యం, బోర శ్రీనివాస్,రాజేశ్వర్,గంగన్న,సాయన్న,లక్కీ, భూమవ్వ పాల్గొన్నారు.

# ప్రతాపగిరి యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏర్పాటు



**వాస్తవం : కాటారం**

కాటారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతాపగిరి గ్రామ యూత్ కాంగ్రెస్ శాఖ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ- యువతలో కాంగ్రెస్ పార్టీ ఆలోచనలను విస్తృతంగా వ్యాప్తి చేయడమే లక్ష్యమని తెలిపారు.కమిటీలో అధ్యక్షునిగా చింతల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం పరుశురాం, ఉపాధ్యక్షులుగా పిట్టల రమేష్, కార్యదర్శిగా కండెల సాయికిరణ్, కోశాధికారిగా జి. రాజేందర్, అధికార ప్రతినిధిగా గుంటి రాకేష్, ప్రచార కమిటీ కన్వీనర్గా గుంటి రంజిత్ నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో మహేష్ రవీందర్ రావు, మహేష్ తిరుపతి రావు,జక్కుల రాజయ్య, సింగిరెడ్డి మధుకర్, గుంటి చందు , కొండా రమేష్, కొండా వెంకటేశ్వర్లు, దయ్యం సమ్మయ్య , ముక్కెర తిరుపతి, జక్కుల రమేష్, మెండ స్వామి, కొండా బాపు, జక్కుల ఐలయ్య, గుంటి కిష్టయ్య పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత




### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో సోమవారం అయ్యప్పగుడి చౌరస్తాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే స్వప్న రాణి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు. ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. హెల్ప్ లైన్ నంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, అకౌంటెంట్ సమత,సఖి సిఏ స్వప్న, ఐసిపిఎస్ (పివోఎన్ఐ) కనకరాజు,సిబ్బంది,నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎద్యుకేటర్ శ్యామల,పోలీస్ సిబ్బంది,మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్
### ప్రజావాణికి 149 దరఖాస్తులు



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమి అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. రెవెన్యూ కు 58, డీఆర్ డిఓ కు 20, హౌసింగ్ కు 14, ఎస్డీసీకి 11, డీపీఓ కు 7, డీఈఓ 6, డీఎంహెచ్ఓ, సెస్ కు ఐదు చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, డీసీఎస్ఓ, ఎక్సైజ్ ఆఫీసు కు రెండు చొప్పున, డీసీఓ, ఫారెస్ట్ అధికారి, రిజిస్ట్రార్, డీఎస్సీడీఓ, డీవీహెచ్ఓ, డీ ఎం ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్ డిఓ లు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం చెన్నూర్ అధ్వర్యంలో నాద ఎక్కాహం

వాస్తవం : చెన్నూర్ ఆర్సీ



అంబ అగస్తేశ్వర ఆలయము చెన్నూరు నందు ప్రతి సంవత్సరము వైకుంఠ చతుర్దశి ని పురస్కరించుకొని పద్మశాలి సంఘం చెన్నూర్ వారు నాద ఎక్కాహం భజన కార్యక్రమము చేయడము కొన్ని సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవరము ఉదయం 10 గంటల 45 నిమిషాలకు కలశ స్థాపన కార్యక్రమం మొదలై మరుసటి రోజు మంగళవారము మధ్యహ్నము 12 గంటలకు అంటే 24 గంటలు నాద ఎక్కహా భజన జరిగి కార్యక్రమము ముగుయును. ఈభజనకార్యక్రమానికీ పద్మశాలి కుల బాంధవులు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజ కార్యక్రమము అనంత రము పద్మశాలి కల్యాణ మంటపము చెన్నూరు నందు అన్న ప్రసాద వితరణ కార్యక్రమము ఉంటుంది అని పద్మ శాలి సంఘం చెన్నూరువారు తెలియజేసారు. మార్కండేయ పద్మశాలి

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

**అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు**
**పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
**రైతు సంబంధిత పథకాలకు లక్ష కోట్లకు పైగా వ్యయం**
**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్**
**వేములవాడ, కోనరావుపేట మండలాల్లో మూడు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**



వాస్తవం: వేములవాడ

రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందరబంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.....జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపునిచ్చారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ ప్రాంత సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ... ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్ డి ఓ రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మి, ఎంపీడీఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలు ఇవ్వమంటే విజిలెన్స్ దాడులు చేస్తారా?

**యాజమాన్యాలను బ్లాక్మెయిల్ చేస్తున్న ప్రభుత్వం**
**ఫీజు బకాయిలపై రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పుతారా!**
**విద్యార్థుల చదువులతో ప్రభుత్వం చెలగాటం**
**ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్**




వాస్తవం : మేడిపల్లి

పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ కళాశాలలు బంద్ చేస్తున్న ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నిరాసిస్తూ ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి అన్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ డిగ్రీ,పీజీ,ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు నవంబర్ 3నుండి నిరవధిక బంద్ చేస్తామని ప్రకటిస్తే ప్రభుత్వం ఫీజు బకాయిల నిధులు నిర్వీర్యం అవుతున్నాయని విజిలెన్స్ దాడులు చేస్తున్నామని ప్రకటిస్తూ ప్రైవేట్ ఉన్నత కళాశాలల యాజమాన్యాలను బ్లాక్మెయిల్ చేస్తున్నారని,విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వమంటే తనిఖీల పేరుతో బెదిరింపులు చేయడం సరికాదని, ఫీజు బకాయిలు మొత్తం ఇచ్చిన తర్వాతే తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వంకు తనిఖీలు ఈరోజు గుర్తుకువచ్చాయని ఇన్ని రోజులు ఎందుకు రాలేదని? రాష్ట్రంలో 8వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల చదువులతో చెలగాటమాడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే ఒకే సారీ ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట తప్పారని, అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి ప్రతినెల 500 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని చెప్పి హామీ విస్మరించారని,యాజమాన్యాలు బకాయిల విడుదల కోసం దసరా పండుగ ముందు సమ్మె చేస్తే దసరా,దీపావళి పండుగ లోపు యాజమాన్యాలకు 1200 కోట్లు విడుదల చేస్తామని చెప్పి మోసగించి ఇప్పటికీ కేవలం 300 కోట్లు మాత్రమే విడుదల చేశారని, ఓవైపు విద్యార్థులు సర్టిఫికెట్లు తీసుకోలేక, యాజమాన్యాలు కళాశాల నిర్వహణ చేయలేక సిబ్బందికి జీతాలు ఇవ్వలేక ఇబ్బందులు పడుతూన్నారని బకాయిలు విడుదల అయ్యే వరకు నవంబర్ 3నుండి నిరవధిక బంద్ చేస్తామని యాజమాన్యాలు ప్రకటిస్తే విద్యార్థులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా విజిలెన్స్ తనిఖీల పేరుతో బెదిరింపులు చేయడం సిగ్గుచేటని ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల విషయంలో నిర్లక్ష్యం చేయకుండ వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ ఉద్యమిస్తూ మంత్రులను, ఎమ్మెల్యేలను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, హరీష్ జిల్లా నాయకులు అరవింద్, సందీప్, వికారం, సాయి, శ్రీకాంత్, వంశీ, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పోలిస్ బేధింపులు తాళలేక యువకుడు ఆత్మహత్యాయత్నం.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన



వాస్తవం : మహబూబాబాద్ కురవి

మాదాపురం గ్రామానికి చెందిన కంబాల సంపత్, యువకుడు, కురవి ఎస్సై గండ్రాతి సతీష్, MEO ఇస్లావత్ లచ్చిరాం,మరో వ్యక్తి ఇస్లావత్ వీరన్న, ముగ్గురు పేరు సూసైడ్ నోట్ వ్రాసి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన ఆలస్యంగా వెలుగు వచ్చింది.బాధితుడు సంపత్, వాంగ్మూలంలో వాసిన వివరాల మేరకు..తన తాతల కాలం నుండి సర్వే నెంబర్ రెండు ఎకరాల పది గుంటల భూమి ఉందని..నా పది గుంటల భూమిలో, ఇస్లావత్ లక్ష్మణ్, వీరన్న, అక్రమంగా దౌర్జన్యంగా సిసి రోడ్డు, వేశారని అడ్డుకున్న నా పైన.. కురవి పోలీస్ స్టేషన్, పిర్యాదు చేసి ఉదయం నాలుగు గంటలకు నన్ను మా నాన్న సాయిలు ను పోలీస్ అక్రమంగా అరెస్టు చేసి కురవి పోలీస్ స్టేషన్ తరలించి కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్, మరియు ఏఎస్ఐ , నా పైన దాడికి ప్రయత్నించి, అసభ్యకరమైన బూతులు తిట్టారని వాగ్మూలంలో సంపత్ తెలిపారు.. సివిల్ భూమి పంచాయితీలు కోర్టు లో తెలుసుకుంటామని పదేపదే ఎస్ఐ సతీష్ కు తెలిపిన, వినకుండా నన్ను ఇబ్బందులకు గురి చేశాడని ఎస్ఐ పెట్టిన ఇబ్బందులు తాళలేకనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతున్నానని నోట్ లో సంపత్ వ్రాసారు... నాకు ఏమైనా ప్రాణనష్టం జరుగుతే అందుకు కారకులైన కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్, , ఇస్లావత్ లచ్చిరాం, ఇస్లావత్ వీరన్న,ఈ ముగ్గురు బాదితులు అని ... విరి పై సంబంధించిన ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి నా కుటుంబాన్ని కి న్యాయం చేయాలని కోరారు.ఎంఈఓ, లచ్చిరాం కు కురవి ఎస్ఐ కు మిత్ర సంబంధాలు ఉండడంతోనే కంబాల సంపత్,ను ఎస్సై తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని స్థానికులు చెబుతున్నారు.. భూ పంచాయతీ లో పోలీస్ లు జోక్యం చేసుకోవద్దు అంటూ రాష్ట్ర డీజీపీ, పోలిసులు కు సూచనలు చేసినప్పటికీ.. అదేమీ పట్టనట్లుగా కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్, భూమి వివాదంలో అత్యుత్సాహం చూపెట్టి. సంపత్ ఆత్మహత్యయత్నానికి కారకులయ్యే కావడం కురవి మండలం లో చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం కంబాల సంపత్ ఖమ్మం సాయిరాం ప్రైవేట్ హాస్పిటల్ లో చావు బతుకుల మధ్య కుట్టుమిట్టాడుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

జూలపల్లి మండలం పెద్దాపూర్,తెలుకుంట గ్రామాల్లో సింగిల్ విండో,ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో,అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



వాస్తవం : రామడుగు

రామడుగు మండల ప్రజాకాంతి రిపోర్టర్ నాముండ్ల రమేష్ భార్య ఉమ హార్ట్ స్ట్రోక్ తో చనిపోగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం రామడుగు మండల ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ మల్లేశం గుండెకు స్టంట్ వేసి అనారోగ్య కారణంగా ఉన్నందున వారి స్వగృహం గోపాల్ రావుపేట్ లో పరామర్శించి ధైర్యం చెప్పిన తాజా మాజీ ఎంపీపీ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మర వేణి తిరుపతి, నాయకులు మల్లేశం, బాపురాజు, మల్లేశం, రాజిరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా



వాస్తవం : డోర్నకల్

మొంథా తుపాన్ ప్రభావానికి మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో రైతులకు కన్నీరు మిగిలిస్తే మరికొంతమందికి ఆనందాన్ని మిగిలించింది డోర్నకల్ మున్నేరులో వరద ప్రవాహానికి ఇసుక మేటలు వేయడంతో అక్రమార్కులు రాత్రి పగలు తేడా లేకుండా అదికారుల నుండి ఎలాంటి పరిమీషన్ లేకుండా యచ్చేందంగా అక్రమ ఇసుక రవాణా కు పాలుపడుతున్నారు.డోర్నకల్ తహసిల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ ఇసుక రవాణా సాగుతున్న అదికారులు మాత్రం పట్టించుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు మడ్డిపడుతున్నారు ప్రభుత్వ సంపదను కాపాడవలసిన అధికారులు నిద్రమత్తులో ఉండడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని పలువురు కోరుతున్నారు..